# ఫల రసాదుల గురియవే పాదపములు

**విడదవోలు మాలతి**

బాలభానుడు వన్నగప్పు దోమతెర లోంచి తొంగి చూస్తున్నాడు. వంటింట్లో గిన్నెల జలతరంగిణి వినిపిస్తున్నాయి. నైలాన్ దోమతెరల్లోంచి బాబు దోగాడుతూ "తా... తా..." అంటూంటే గుర్తొచ్చింది ఎక్స్‌ప్రెస్‌లో తార వస్తూందని. గొప్ప డైలాగు రచయిత వైపొమ్మని వాణ్ణి దీవించి ఎదుర్కోలు సన్నాహాల్లో పడ్డాను. ముఖ్యమైన ఐటమ్స్ క్రింద మల్లెలూ, మరువం కలిపి దండ కట్టమనీ, సుందరి వాళ్ల ఇంట్లోంచి రాజేశ్వరరావు, బాలసరస్వతి రికార్డులు తెమ్మనీ రామమ్మకి పురమాయించాను. 'నల్లనివాడా' పాట నేర్చుకోవాలని పాపం, ఎన్నాళ్లనుంచో ఉబలాటపడుతూంది మరి. తన కిష్టం అని జరీఅంచు తెల్లచీరె కట్టుకున్నాను కాని, కాటుకా, పువ్వులూ పెట్టుకోవా లనిపించలేదు.

"పాల్... పాల్..." అంటూ కాళ్ల కడ్డం పడుతున్న బాబుని చిన్న మొట్టికాయ వేసి, "వెళుతున్నా"నని వదినకి చెప్పి బయలుదేరాను, బాబు సన్నాయిమేళం వినిపించకుండా.

కారు బీచ్ రోడ్డుమీది కొచ్చేసరికి మనసుకి ఆహ్లాదకరంగా అనిపించింది. ఎంత తొందరైనా, కవిసమ్రాట్‌వారి సమాసంలా చుట్టుతిరుగుడైనా, నేను మాత్రం బీచ్ రోడ్డులోనే వస్తాను. మీది మీదికి వచ్చేస్తున్నట్టు బెదిరింపుగా, ఉవ్వెత్తుగా లేచి పడే అలలూ, నిండుగుండెలోకి ఆప్యాయంగా తొంగి చూస్తున్నట్టు కనుచూపు మేరలో కనిపించే అంబరమూ, అనంతంగా సాగిపోయే సాగర సంగీతమూ, మృదువుగా స్పృశించే సమీరమూ నాకొక విధమైన బలాన్నిస్తాయి. సృష్టి అందమైనదేననీ, జీవితం బ్రతకదగ్గదే అనీ అనిపిస్తుంది. అప్పుడు కారు జాగ్రత్తగా నడుపుతాను.

ఎక్స్‌ప్రెస్ రెండు గంటలు లేటు. కాదు మరీ? ఇది కలికాలం కదా! ఇక్కడ విప్రవరులు వేదములు వల్లించరు. గృహస్థులు అతిథుల నాదరించరు. వడి ఉండడానికి— కమనీయం కాక



పోయినా— భూమి భాగము అంటూ ఉన్నాయి కాని, ఫల రసాదులు కురుస్తున్నాయా పాదపములు? రైళ్ళ సకాలము నకెట్లు వచ్చును?

రాని స్టీల్ ప్లాంట్ ధర్మమా అని వాల్తేరు రైలుస్టేషన్ మాత్రం మూడింతలయింది. మోహాన మొహాయిక్కద్దుకుంది. ఓ వారగా నిలుచున్నాను— హిగిన్‌బాథమ్స్‌లో పుస్తకా లేమైనా అడుగుదామా అని ఆలోచిస్తూ.

క్రైమ్ థ్రిల్లర్ టైటిల్స్ అస్పష్టంగా కనిపిస్తున్నాయి. ఏం కొనడమో? ఛీప్ ఎడిషన్ అని పేరు పెట్టుకున్న పుస్తకం ఏడు రూపాయలు పలుకుతూంది. ఎవరో అన్నారు—లైట్ రీడింగ్ అంటే చదివిన ప్రతి పేజీ చించి పారేస్తూ, పుస్తకం పూర్తిచేసి చేతులు దులుపుకోవడంట! ముందు పర్సు లైటయిపోతుంది.

"ఆరు గంటల ఎక్స్‌ప్రెస్ వచ్చి వెళ్ళిపోయిందాండీ?"

"లేదండీ. ఎనిమిది గంటల కొస్తుందట" అన్నాను నన్నే అడిగిందని నమ్మకం కుదిరాక.

"ఇంకా పోలేదన్న మాట!" అని తృప్తిగా నిట్టూర్చి, మళ్ళీ అంతలోనే "ఇంకా గంటన్నర సేపుందన్న మాట!" అంది నొచ్చుకుంటూ, చేతిలో ప్లాస్టిక్ బుట్ట జాగ్రత్తగా కింద పెడుతూ. ఆరు గంటల ఎక్స్‌ప్రెస్ కోసం ఆరున్నర కొచ్చి, అది రానందుకు సంతోషమూ, లేటయినందుకు విచారమూ ప్రకటిస్తున్న ఆ ముద్దరాలిని ఆశ్చర్యంగా పరికించసాగాను. ఎరుపు అంచు తెల్లచీరె బాగుంది. నాలుగున్నర అడుగు లుంటుందా? ఉండచ్చు. కుందనపు బొమ్మలా ఉంది. సాదా జాకెట్ వేస్తే మూడో ఫారమ్ పుస్తకాలిచ్చి మ్యునిసిపల్ స్కూల్ పంపచ్చు, ఈజీగా. తెల్ల వెంట్రుకలు చూస్తే అప్పియరెన్స్ గూర్చి పట్టించుకున్నట్టు లేదు. మొహంలో అందం కాదు గానీ, 'ఎన్నిదివరకు చూశా' నంటూ పలకరించే కళ్ళు మరో మారు తిరిగి చూసేలా చేస్తాయి. ఆ పళ్ళు అంత ఎత్తు లేకపోతే, ముక్కు కొంచెం తీరుగా ఉంటే, నుదురు మరీ అంత విశాలం కాకపోతే భువనమోహనంగా ఉండేది.

"కొంచెం ప్లాట్‌ఫారమ్ టికెట్ తెచ్చి పెడతారా?"

ఆవిడ నన్నే అడిగిందని తెలియగానే చటుక్కున కోపం వచ్చింది. చదువుకుని, ఉద్యోగాలు చేస్తూ, నలుగురి మధ్య తిరుగుతున్న ఆడవాళ్ళ కొందరు ఫస్ చేసే విధం చూస్తే నాకు మహా చిరాకు. ఆవిడ చదువుకుని, ఉద్యోగం చేస్తూ, నలుగురి మధ్య తిరుగుతూందని ఆవిడ మొహాన వ్రాసి లేదు. కాని, నా కెందుకో ఆ క్షణాన ఒళ్ళు భగ్గున మండింది.

"రెండురూపాయలు ఛార్జ్ చేస్తాను" అన్నాను కఠినంగా.

మళ్ళీ హిగిన్‌బాథమ్స్‌లో టైటిల్స్ చదవడానికి ప్రయత్నిస్తున్నాను. అటు నేపు ఒకే డ్రెస్ వేసుకున్న ఇద్దరూ నవ్వుకుంటూ తుళ్ళుతూ పోతున్నారు. ఒకరి నడక ఒయ్యారం చూస్తే అమ్మాయిలాగుంది. లేక అబ్బాయే నేమో? రైల్వేకూలీలు ట్రాలీస్లో బుట్టలేసుకుని హడావిడిగా తోసుకు పోతున్నారు.


అంటూ నా నేపు బెదురుతోనూ, ఆ బుట్టవేపు ప్రేమగానూ చూస్తూ బుకింగ్ ఆఫీసువేపు వెళ్ళింది. ఏం బొమ్మలో? తీసి చూస్తే? ఎక్స్‌ప్రెస్ అనకాపల్లి వదిలి ఉండాలి. తార ఎలా ఉందో? నా కొక మంచి బొమ్మ వేసి, ఫ్రేమ్‌కట్టించి ఇస్తానంది. వేసి తెచ్చిందా సరి. లేకపోతే ఓ గదిలో పెట్టి తాళం వేసి, బొమ్మ వేసిచ్చేవరకూ తీయనని చెపుతాను.

"థాంక్సండీ."

నవ్వీ నవ్వనట్టు నవ్వి ఊరుకున్నాను.

"మీ రెక్కడికండీ?" తిరిగి నన్నే ప్రశ్నించింది.

"సెదవాల్తేరు" అన్నాను ముక్తసరిగా. ఆమె రవంత చిన్నబుచ్చుకున్నట్టు కనిపించింది.




రిక్షాస్టాండు నుంచి ఒక నూట్‌కేస్ తెచ్చి ప్లాట్‌ఫారమ్‌మీద పెడితే రెండు రూపాయలూ, బోగీ కెక్కిస్తే మూడు రూపాయలూ ఇవ్వాలని ఒక పోర్టరు పేచీ పెడుతున్నాడు కాలేజీ అమ్మాయిల వంటి అమ్మాయిల దగ్గర. "రెండున్నర ఇస్తాను, బోగీలో పెట్టు" అని ఒక పిల్ల నైస్‌గా చెపుతూంది. లైసెన్స్ కూలీ ఒకడు లైసెన్స్ లేని కుర్రాణ్ణి రెండు తన్ని వాడు సంపాదించుకున్న అర్ధ రూపాయి డబ్బులూ లాక్కున్నాడు. ఇటు తిరిగాను, ఆవిడ ఇంకా నా పక్కనే నించుని ఉంది.

"ఈ బాస్కెట్ ఇక్కడ పెట్టి నేను టికెట్ తెచ్చుకుంటాను" అంది సిరికిగా నా వేపు చూస్తూ. సరే నన్నట్టు తల ఊపాను దయతో.

"అందులో గాజుబొమ్మ లున్నాయండీ. ఎవరేనా తన్నేయగలరు!"

"అదేనండీ. ఎక్స్‌ప్రెస్ బండిలో ఆల్లోరు పొస్తారు గాబోలు. అన్ని తీసు కెళ్ళాని కొచ్చేరు." బేరం లేక అక్కడే నిలబడిన ఓ ముసలిపోర్టరు జ్ఞానిలా తల తాటిస్తూ అన్నాడు.

ఆవిడ మళ్ళీ విశాలంగా నవ్వింది. "నేనూ అంతేనండీ. ఈ ట్రెయిన్‌లో మా అమ్మాయి వస్తోంది."

కాబోలన్నట్టు తల ఆడించి ఊరుకున్నాను.

కొండపల్లి బొమ్మలబండి ఆటొస్తే, పిలిచి రెండు కర్రభరిణెలు కొంది. బాస్కెట్‌లోంచి కాగితపు పొట్లాలు తీసి పసుపూ, కుంకుమా ఆ రెండిట్లో పోసింది. "కొత్త పెళ్లికూతురండీ" అంది అపాలజిటిక్‌గా నవ్వి. అప్రయత్నంగా ఆ బుట్టవేపు చూశాను. పువ్వులూ, పళ్ళూ, ఇండియా సిల్క్ హౌస్ పాకెట్.



"టైమ్ లేదండీ. నిన్ననే తెలిసింది ఈ వేళ ట్రెయిన్‌లో వస్తోందని. కలకత్తా వెళుతున్నారుట. హనీమూన్ . . ." ఆ నవదంపతుల హనీమూన్ తలుచుకుని మురిసిపోతున్న ఈ వ్యక్తి మనస్తత్వం గురించి రవ్వంత ఆశ్చర్యపడ్డాను నేను.

"చూడదలుచుకుంటే ఇక్కడ మాత్రం లేవూ? అరకులోయ కంటె అందమైన ప్రదేశముందా? ఈ కాలపు పిల్లలు ఏవో లోకాలకి ఎగిరిపోవా లనుకుంటారు. . . అయ్యో!. . ." ఓ పండు జారి కింద పడినందుకు నొచ్చుకుని, గబగబా వెళ్లి ఆ పండు కడుక్కొని వచ్చింది. వాటర్‌బాటిల్‌లో ఉన్న నీళ్ళు పారబోసి మళ్ళీ నీళ్ళు పట్టుకొచ్చింది. అడుగున ఉన్న టిఫిన్‌బాక్స్ పైన పెట్టింది. పైన ఉన్న పళ్ళు అడుగున పెట్టింది. పువ్వులు ఓ పక్కకి పెట్టింది. అమ్మాయికి సంపెంగలంటే మహా ఇష్టంట!

"ఆయా సావన్ ఝూమ్‌కే రన్నవు తోందనికూడా వ్రాశాను" అం దావిడ మళ్ళీ.

కాలేజీ అమ్మాయి లిటు తిరిగారు. ఆవిడ వాళ్ళకీ నాకూ కలిపి చెపుతూంది. ధర్మేంద్ర అంటే పడి చచ్చిపోతుందట. ఓ సారి ఏదో సినిమా వచ్చింది. . . (సినిమాలు రాకేం చేస్తాయి?) కాకపోతే ఇక్కడ విచారకరమైన విషయ మేమిటంటే, అదే సమయానికి ఆ అమ్మాయికి మాటమూడు డిగ్రీల జ్వరం కూడా వచ్చింది. కదలకుండా పడుకో మని వాళ్ళ నాన్నగారు వార్నింగ్ ఇచ్చి వెళ్ళారు. ఆయన అటు వెళ్ళగానే ఆ అమ్మాయి ఈవిడ దగ్గరి కొచ్చింది, సినిమాకి వెళ్లి తీరాలని. ముందు కొంచెం భయపడినా, అప్పుడు కాకపోతే సరదా లెప్పుడుంటాయని అప్పటికని చెప్పి మేటనీకి తీసుకెళ్లి పోయిందట. మర్నాటికి జ్వరంకూడా తగ్గిపోయిందట! !

"తమాషాగా ఉందండీ. మెడిసినల్ వాల్యూ కలిగిన ఆ సినిమా పేరేమిటో?" పంజాబీ డ్రెస్ వేసుకున్న పిల్ల ప్రశ్నించింది.

"గుర్తు లేదమ్మా" అంది ఆవిడ నవ్వి. "మా రమని తెలిసి వాళ్ళు లేరు కొండి. అది బస్సు ఎక్కితే, దిగేదాకా ఒకటే గొడవ. ఎల్. జి. (లాఫింగ్ గాస్) అని మగపిల్లలూ, ఎన్. ఒ. (నైట్రస్ ఆక్సైడ్) అని ఆడపిల్లలూ దాన్ని ఏడిపించేవారట. . ."

తార ఎలా ఉందో? చూసి ఆరే ళ్ళయింది. కొంచెమైనా ఒళ్ళు చేసిందో,

# మార్గదర్శులు

66



## డబ్బాల్లో ఆహారం నిలవ చేసిన మొదటి మనుషులు

డబ్బాల్లో ఆహారం నిలవచేసిన మొదటి మనుషులు నికొలాస్ అప్పెర్ట్ అనే ఫ్రెంచి వంటవాడు, పీటర్ డ్యూరాండ్ అనే ఇంగ్లీషువాడు.

సైనికులు, నావికులు సులభంగా ఎక్కడికి వడితే అక్కడికి తీసుకొని పోవడానికి అనువుగా డబ్బాల్లో ఆహార పదార్థాలు నిలవచేసే పద్ధతి కనుగొన్న వారికి 12 వేల ఫ్రాంకుల బహుమతి ఇవ్వగలనంటూ 1700 లలో చివరి సంవత్సరాలలో ఫ్రెంచి ప్రభుత్వం ప్రకటించింది. ఆహారం లేక సైనికులు, తాజా తిండి పదార్థాలు లేక నావికులు తరుచుగా మరణిస్తూ ఉండేవారు.

అప్పెర్ట్ తన వంట గదిలో, తనకు అవసరమైన పరికరాలు తయారుచేస్తూ, ప్రయోగాలు సాగిస్తూ పది సంవత్సరాలు గడిపాడు. గాలి మూలంగా ఆహార పదార్థాలు చెడిపోతున్నాయని అతడు అభిప్రాయ పడ్డాడు. అందుచేత గాలి చొరని గాజు జాడీలలో ఆహార పదార్థాలను వేడిచేసి కార్కులతోను, లక్కతోను వాటిని మూసివేసే పద్ధతి కనుగొన్నాడు. ఆ పద్ధతికి 1810 లో బహుమతి పొందాడు అప్పెర్ట్.

కొంచెం ఇంచుమించుగా అదే కాలంలో డ్యూరాండ్ లోహంతో చేసిన డబ్బాలతో ప్రయోగాలు సాగిస్తున్నాడు. ఫ్రాన్స్, బ్రిటన్ దేశాల మధ్య యుద్ధం సాగుతున్నప్పటికీ అచిరకాలంలోనే ఈ రెండు పద్ధతులను సమన్వయ పరచడం జరిగింది. 1812 లో అప్పెర్ట్ వాణిజ్య పద్ధతిని మొదటి కానింగ్ పరిశ్రమ స్థాపించాడు. అతడు 'కానింగ్ పిత'గా పేరు పొందాడు.

అప్పెర్ట్ సిద్ధాంతాలను తరువాతి కాలంలో మహానుభావుడైన శాస్త్రజ్ఞుడు లూయీ పాశ్చర్ ధ్రువ పరిచాడు.

---

లేక అలాగే ఎదురుగాలికి వెనక్కి కొట్టుకుపోతూ ఊచలా ఉండిపోయిందో?

ఎవరో హడావిడిగా నన్ను దూసుకు పోయారు. విసుక్కుని ఇటు తిరిగాను. ఆవిడ ఆ కాలేజీ పిల్లల కేదో చెపుతూనే ఉంది.

"ముక్కూ, మొహం ఎరగని పెద్ద మనిషి— పాపం— ఎండన పడి వచ్చాడు. మరొకరైతే నమస్కారం పెట్టి, మంచినీళ్ళిచ్చి, ఏం కావాలని అడిగే వారు. మా రమ ధోరణే వేరు కదా! 'వాటాలున్నాయా?' అని ఆయన ఎంతో మర్యాదగా అడిగితే, 'లేవండీ. ఇంకా మేమే పంచుకోలేదు' అంది." ఆవిడ గలగలా నవ్వింది.

పల్లెత్తుగా ఉన్న ఓ అమ్మాయి పంజాబీ డ్రెస్ వేసుకున్న అమ్మాయి వేపు తిరిగి, "నవ్వుదామా?" అని అడిగింది.

రెండో అమ్మాయి, "సరే, నవ్వు" అంది నిర్వికారంగా.

తారకూడా చిన్నప్పుడు ఇలాగే అల్లరి చేసేది. ఇప్పు డది లెక్చరరయి ఏం చెపుతూందో?

ప్లాట్‌ఫారమ్ మీద సంచలనం వచ్చింది. రైలు వస్తూంది. పోర్టర్లు వాళ్ళ వాళ్ళ బేరాల దగ్గరికి చేరుతున్నారు. అంపకాల కొచ్చిన బంధుమిత్రులు చివరి సందేశాలు ఇస్తున్నారు. ఫస్ట్ క్లాస్ ఇంకా ముందు కుంటుందని ఒక పోర్టర్ చెప్పాడు నా ప్రశ్నకి సమాధానంగా. అటు చూశాను. తార చెయ్యి ఊపుతూంది. గుండెలు అతి వేగంగా కొట్టుకున్నాయి. అది స్టేషనన్న స్పృహ మరిచి, తార చేతులు నా చేతుల్లోకి తీసుకుని చూస్తూ ఉండిపోయాను.

"నువ్వు మారనేలేదే!" తార అంటూంటే, నా కెందుకో గళం గద్గదిక మైంది. "పద" అన్నాను.

"హలో!" తార ఆగిపోయింది. వాళ్ళ ప్రొఫెసర్ రమేష్‌చంద్రతో అది మాట్లాడుతుంటే, నేను ఒక నమస్కారం పారేసి కాస్త ఎడంగా నిలుచున్నాను.

"కనీసం ఒక్క రోజుకి బ్రేక్ చెయ్యకూడదూ?" ఆవిడే — ఆ అమ్మాయే కాబోలు రమ — ప్రాధేయ పడుతూంది. ఆ అమ్మాయి రైలు దిగలేదు. కిటికీలోంచి చూస్తూంది. ప్లాట్‌ఫారమ్‌మీద ట్రంకును ఆనుకుని అతను నించుని ఉన్నాడు. కాఫీ, టిఫిన్ తెచ్చానని ఆవిడ చెపుతూంది. ఆ అమ్మాయి అతని మీదనుంచి కళ్ళు మరల్చకుండానే వాళ్ళ బ్రేక్‌ఫాస్ట్ బోగీలోకి వస్తుందని చెపుతూంది.

"పోన్లెండి. టిఫిన్ వద్దులెండి. కాఫీ తీసుకుంటాం లెండి." ఆ మాటలు వింటుంటే నా కెందుకో ఆవిడ మొహం చూడాలనిపించింది. చూడలేననిపించింది. ఇటు తిరిగాను. తార ఇంకా మాట్లాడుతూనే ఉంది.

"చా. చా." "కేలా... కేలా..." "తప్పుకో. తప్పుకో." "ఆంధ్రప్రభ, పత్రిక, ఎక్స్‌ప్రెస్, దినమణి." "పాన్. బీడీ. సిగరెట్." "తప్పుకో..."

"దబ్." "అయ్యో!" పళ్ళబుట్టల ట్రాలీకింద ప్లాస్టిక్‌బుట్ట నలిగిపోయింది.

"అయ్యో! నీ కోసం తెచ్చాను."

"పోనీలెండి."

ఎవరో ఉరుకులూ పరుగులతో ఇండియా సిల్క్‌హౌస్ పాకెట్ తన్నుకుంటూ పోయారు. క్రరభరితెల్లో పసుపూ కుంకుమా సంక్రాంతి ముగ్గుల్లా చల్లుకుపోయాయి.

"ఫరవాలేదండీ. మీరు వచ్చారు కదా— అదే చాలు." ఆ స్వరంలో ఎందుకో నిండుదనం లేదనిపించింది. నే నొక ఫూల్‌ని. నా కెందుకో ఆవిడ మీద జాలి కలుగుతూంది. పాపం, అనిపిస్తూంది.

"పద." తార వచ్చి భుజం మీద చెయ్యేసింది. "క్ష!" వెనుదిరిగాను.

"అరె! తారా!" ఆవిడే తారని పిలుస్తూంది. తార వెనుదిరిగి నవ్వింది.

వాళ్లిద్దరూ ఒకరి నొకరు పరామర్శించుకుంటూంటే చూస్తూ నిలబడ్డాను. అయిదు నిమిషాల అనంతరం తార ఆవిడకి టా టా చెప్పి నన్ను కలుసుకుంది. కార్లో అడిగాను—"ఆ మహాశ్వేత ఎవ"రని. తార చెప్పింది— తన మేనగోడలికి టీచరుట ఆవిడ. ఆ పిల్ల ఆవిడ గురించి అస్తమానం చెపుతూ ఉండేదట. ఓ మారు పిక్నిక్‌కి వెళితే అక్కడ ఆ పిల్లకి జ్వరం వచ్చిందట. అప్పుడు ఆవిడ చేసిన సేవలు కన్నతల్లి కూడా చెయ్యద ట. ఆ పిక్నిక్ అయిపోయిన తరవాత ఆవిడ స్వయంగా ఆ అమ్మాయిని తార అన్నగారి ఊరు తీసుకెళ్లి దిగవిడిచి వచ్చిందట. వాళ్ల బలవంతం మీదే అనుకోండి— నాలుగు రోజులు అక్కడే ఉందట. అప్పుడు తారంటే ఆవిడకి ప్రత్యేకాభిమానం ఏర్పడిందట. "నా వెనక నీడలా తిరిగేదనుకో. నా కాశ్చర్యంగా ఉండేది. నేను మహా సోమరినని నీకు తెలుసు కదా? స్నానం చేసి ఆ బట్టలు అక్కడ వదిలేసి వచ్చేసేదాన్ని, పనిమనిషిని ఆరేయమని. తిరిగి చూస్తే ఈవిడ కనిపించేది. అవి ఆరేస్తూ. . . అరె. . . ఇటు వచ్చేశాం. . . పెద పోస్టాఫీస్‌కి పోనియ్ . . ."

తార తాకీదు ప్రకారం కారు మళ్లించాను. "ఏం, ఊరు పొలిమేరల్లో ఉన్నాం ఇంకా. ట్రంక్‌కాల్ చేసి బ్రేక్‌ఫాస్ట్ తీసుకున్నారా అవి అడగాలా?" చిలిపిగా అడిగాను.

"క్షేమంగా చేరినట్టు టెలిగ్రామ్ ఇవ్వమన్నారు—ఏమిటో చాదస్తం!" అంది ఏమాత్రం చిరాకు ధ్వనించని స్వరంతో. ఎంతవారలైన కాంతదాసులే అన్నారు. కాని, కాంతలే కన్ను మూసి తెరిచేలోగా కాంతుల జేబులో బొమ్మలయిపోతారని వాళ్లకి తెలియదు అనుకున్నాను మనసులో.

టెలిగ్రామ్ ఇచ్చి, కారు బీచ్ రోడ్డు పట్టించాను. తార 'ఆయన' విశేషాలు చెపుతూంది. హవామహల్ దాటుతుండగా రోడ్డు వారగా నడిచిపోతున్న ఎరుపు అంచు తెల్లచీరె ద్యోతకమయింది. అప్రయత్నంగా కారు స్లో చేసి, వారగా తీసుకెళ్లి పిలిచాను, "రండి. నేనూ అటే వెళుతున్నాను కదా?. డ్రాప్ చేస్తాను" అని.

ఒక్క క్షణం అయోమయంగా నా వేపు చూసింది. మరుక్షణంలో నవ్వుతూ, "థాంక్సండీ. నాకు నడవడమే ఇష్టం. మీరు వెళ్లండి. నేను మెల్లిగా నడిచి వస్తాను. వెదర్‌కూడా బాగుంది" అంది.

నాకు మహా చిరాకు కలిగింది. "రారా?" అడిగాను మళ్లీ. నా కావిడ మీద ఏం అధికారం ఉందో, ఎలా వచ్చిందో? తెలియదు.

"వస్తున్నాకదండీ? మీరు పదండి.





రబెక్స్




జలుబుల నుంచి రక్షణ నిచ్చి, శక్తివంతముగా పనిచేస్తుంది.

● శీఘ్రంగా పనిచేస్తుంది–చర్మ గ్రంధులలోకి పోతుంది–శరీర వేడిమిని అధికం చేయును.

* జలుబులను ఎదుర్కొను 7 వైజ్ఞానిక తత్వములతో తయారైన రబెక్స్ శీఘ్రంగా పని చేస్తుంది. దీనివలన అన్ని విధాల జలుబులకు ఉపశమనము కలుగును. రబెక్స్ ఛాతీలోని బిగుత్వమును పోగొట్టును. ముక్కు దిబ్బడను పోగొట్టును. తలనొప్పిని పోగొట్టును.

6 గ్రాముల తక్బాలలో, 20 గ్రాముల మరియు 65 గ్రాముల సీసాలలో దొరకును.

everest/364a/ACW Tel

ఫరవాలేదు. తాబేలూ చేరుతుంది, కుందేలూ చేరుతుంది గమ్యం" అంది. అదే నవ్వు మళ్ళీ.

విసుగ్గా ఆక్సిలరేటర్ ఒక్క తన్ను తన్నాను— గేర్ మార్చి. తార పిలిస్తే వచ్చేదేమో? "ఆవిడదంతా అదో రకం లెద్దూ!" అంది తార.


"ఏ రకం" అంటే తార మాటాడ లేదు. భాష ఎంత విస్తృతం అయినా, చెప్పలేని వెన్నో మిగిలిపోతూనే ఉన్నా యనిపించింది.

ఆ రాత్రి తారా, నేనూ చాలా సేపు కబుర్లు చెప్పుకుని ఏ అర్ధరాత్రో దాటిన తరవాత నిద్ర పోయాం. ఆ నిద్రలో ఓ పిచ్చి కల వచ్చింది... జనం ప్రవాహంలా కదిలి పోతున్నారు. ఏదో ఆవేశంతో,ఆవేదనతో,ఉరుకులతో,పరుగులతో సాగిపోతున్నారు. వాళ్ళ మధ్య ఓ చిన్న పడవ నెమ్మదిగా కదిలిపోతూంది. ఆ చిన్నారి పడవ రాజహంసలా ఉంది. దానినిండా పారిజాత సుమా లున్నాయి. దాన్ని ఒరుసుకు పోతున్నారు జనం. ఎవరూ ఆ పువ్వులు తీసుకోవడం లేదు. ఇంతలో ఆ పువ్వులన్నీ జరీనగిషి గల పీతాంబరాలుగా మారిపోయాయి. ఆ రాయంచ ఒక స్త్రీ మూర్తిగా మారింది. ఆ వస్త్రాలన్నిటిని చిన్న చిన్న పీలికలు వాలికలు చేయసాగింది. తన చేతిలోని దీపంతో వాటికి నిప్పంటించింది. మంటలు మిన్నంటుతున్నాయి. ప్రజా వాహిని మాత్రం సాగిపోతూనే ఉంది. ఆ మంటల మధ్య ఆవిడ విరగబడి నవ్వుతూంది. జలక్రీడ లాడుతూంది.

"అయ్యో!... కాలిపోతోంది... నీళ్ళు... మంటలు ఆర్పండి..." అరుస్తున్నాను పిచ్చిగా.

"ఏమిటే నీ గోల!" తార నన్ను కుదిపి లేపడంతో తుళ్ళిపడి లేచి కూర్చున్నాను. చేతులు వణుకుతున్నాయి. గుండె దడదడ కొట్టుకుంటూంది. తార లైటు వేసి, గ్లాసుతో మంచినీళ్ళు తెచ్చి తాగించిన తరవాత కొంచెం తేరు కున్నాను. నా కల తారకి చెపితే, నవ్వేసింది. "చిన్న పిల్లవి. డిటెక్టివ్ కథలూ అవీ చదవద్దంటే వినవు. మళ్ళీ ఇలాటి పిచ్చి పిచ్చి కలలు కని బెదిరిపోతావు!" హేళన చేసింది.

"ఏ మొహంలే. ఇందులో డిటెక్ష నేముంది?" అంటూనే తారకి దగ్గరగా జరిగి పడుకున్నాను. "ఆ కలకి అర్థం ఏమయి ఉంటుందో?" అని నేను మళ్ళీ అంటే, తార— "పిచ్చి ఆలోచనలు కట్టిపెట్టి పడుకో. లేకపోతే తన్నగలను" అంటూ కసిరి నన్ను తన గుండెలో పొదువుకొని జోకొట్టింది.



గాంధీ స్తూపం (విజయవాడ)
ఫోటో—సి హెచ్. ఆంజనేయులు (గుంటూరు-4)

తార ఉన్న నాలుగు రోజులూ ఊపిరాడకుండా ప్రోగ్రాము లేసుకుని ఊరంతా తిరిగాం. రెండు మూడు సార్లు షావుల్లోనూ, బీచ్‌లోనూ మహాశ్వేత తటస్థపడడం, ప్రతిసారీ చిరునవ్వులతో పరిచుచ్చి దాటిపోవడం జరుగుతూ వచ్చింది. అప్పుడే మరొకటి కనిపెట్టాను. మా ఇంటి దాబా దక్షిణం వేపునుంచి చూస్తే ఆవిడ ఉన్న ఇల్లు భాగం కనిపించేది. ముందొక పంచ, దా న్నాను కుని ఒక గది ఉన్నట్టున్నాయి. పంచలో ఒక మంచం, ఒక కుర్చీ ఉన్నా, ఆవిడ మాత్రం సాధారణంగా స్తంభా న్నానుకుని గచ్చుమీదే కూర్చుని చదువుకోవడమో, కుట్టుకోవడమో చేస్తుండేది. ఒకొ కప్పుడు ఎవరితోనైనా మాటాడుతూ కనిపించేది. ఆ సమయంలో ఆవిణ్ణి చూస్తే ఎదుటి వ్యక్తి ఎంతో ఆత్మీయురా లయి ఉండాలనిపించేది. క్రమంగా మహాశ్వేత విషయంలో నాలో నాకే తెలియకుండా కౌతుకం పెరగసాగింది.

తార వెళ్ళిపోయిన తరవాత ఒక రోజు బాబు అల్లరి చేస్తుంటే బీచ్‌కి తీసు కెళ్ళాను. పార్కు బీచ్ దగ్గిర ఆవిడ కనిపించింది ఎక్కడినుంచో వస్తూ. నన్ను చూసి నవ్వింది పలకరింపుగా. నేనూ ప్రతిగా నవ్వి "కొంచెం సేపు బీచ్‌లో కూచుందాం, రండి. ఏం తోచడం లేదు" అన్నాను.

"వెళ్దాలండి" అంటూనే వచ్చి కూర్చుంది. తీరా కూర్చున్న తరవాత ఏం మాటాడాలో తోచలేదు. ఆవిడ బాబుని పలకరించింది. విచిత్రంగా వాడు క్షణంలో ఆవిడకి మచ్చికయి పోయాడు. చీకటి పడే వరకూ వాళ్ళిద్దరు ఆడుకుంటుంటే చూస్తూ కూర్చు న్నాను నేను. వెళ్ళేటప్పుడు చెప్పాను— అప్పుడప్పుడూ మా ఇంటికి వస్తుండం డని.

సరే అం దావిడ. మూడు రోజుల నాడు ఆవిణ్ణి మా ఇంటి గేటు దగ్గిర చూసినప్పుడు మాత్రం రవంత ఆశ్చర్యం [illegible], వెళ్ళగానే "రండి, రండి" అంటూ ఆహ్వానించాను. ఆ తరవాత చాలా సార్లే ఆవిడ మా ఇంటికి వచ్చినా, నేను ఆవిడ గురించి తెలుసు కున్నది చాలా తక్కువే అని చెప్పాలి. ఒక్కొకసారి ఏవో పాటలు పాడేది. "భానుమతివి, సుశీలవీ మాత్రం పాడ మని అడగద్దు. మరేవేనా అడగండి"— అనేది. "మంచి పాటలన్నీ వాళ్ళు పాడినవే. పోనీ, ఎల్. ఆర్. ఈశ్వరివీ, స్వర్ణలతవీ పాడ తారా?" అంటే అవీ రావనేది. ఒకొక్క సారి, "ఏ పాటలు కావాలో చెప్పండి" అని పరపగా నా చేత ఓ లిస్టు వల్లె వేయించి, "అవన్నీ మీకు తెలునన్న మాట. అవి కాక వేరే పాడతాను" అని మరేవో పాడేది. సిటిరంగులతో బొమ్మలు వేసి, రంగుల బొమ్మలు కత్తిరించి అట్టమీద అతికించి, రంగు కాగితాలతో బొమ్మలు చేసి బాబుకి ఇచ్చేది. గంటల తరబడి కూర్చుని ఆవిడ తయారు చేస్తే వాడు వాటిని నిమిషాల్లో పాడు చేసేవాడు.

"అలా పాడు చేస్తున్నాడు. వాడి కెందు కిస్తారు?" అని అంటే— "వాడి ఉద్యోగం అదే మరి. నేను బ్రహ్మని. వాడు శివుడు" అనేది నవ్వుతూ.

ఎన్నోసార్లు అనుకొనేదాన్ని — ఈవిడికి ఇమోషనల్ ఇన్వాల్వ్‌మెంట్ లేదేమో అని, లోతు లేని మనిషేమో అని, అందరితో ఆప్యాయంగా మాటాడే ఈ వ్యక్తికి నిజమైన ఆత్మీయు లెవరూ లేరా అని, ఈవిడికి మనఃక్లేశం కలిగించే విషయమంటూ ఏమీ లేదేమో అని, తను అందరికీ కావాలనుకోవడమే గానీ తన కెవరూ అక్కర్లేదా? అని.

ఒక రోజు తెగించి అడిగాను— "మీ రేం అనుకోకపోతే ఒక మాట అడుగుతా" నని.

"అడగండి" అంది నవ్వుతూ.

తీరా అడగబోయేసరికి మాటలు తడ బడ్డాయి. "మీ... మీకు... మీ కెవరూ లేరా?"— ఎంత అబ్రప్ట్‌గా అడిగానో!

ఆవిడ మొహం వివర్ణమైంది. నేను పక్కకి తిరిగాను.

ఆవిడ వంగి బాబుని ఎత్తుకుని అంది: "ఇంకెప్పుడూ నన్నిలాటి ప్రశ్న వేయకండి."

మరు నిమిషంలో బాబుతో సహా ఆవిడ తోటలోకి వెళ్ళిపోయింది.

నేను ఫూల్‌ని. ఉత్త ఫూల్‌ని. సెంటిమెంటల్ ఫూల్‌ని. మళ్ళీ ఆవిడతో మాటాడడానికి చాలా గుండెబలం తెచ్చుకోవాలి. ★